క్లుప్తంగా

సంక్షేమం చేరని ఇల్లు లేదు



మాట్లాడుతున్న రవీందర్

కొండపాక(గజ్వేల్): సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారంలో కోరె చరణ్, మాజీ సర్పంచ్ ఆకుల భద్రప్పతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావొద్దన్నారు. కుకునూరుపల్లి మండల ఏర్పాటు కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్నె లక్ష్మి, కిరణ్‌కుమార్‌చారి, మహిపాల్, నాయకులు కిష్టారెడ్డి, కొండల్‌రెడ్డి, కరుణాకర్, ఈశ్వరప్ప, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని పెద్ద కోడూరు, రామంచ గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏపీఎం మహిపాల్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. తూకం వేసిన ధాన్యం వెంట వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు సీసీలు కొమురయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వీఓఏలు పాల్గొన్నారు.

మద్యం పంపిణీని అరికట్టండి



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సిద్దిపేటజోన్: సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సమయంలో మద్యం పెద్ద ఎత్తున పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల అధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు అత్తు, నాయకులు వహబ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

గజ్వేల్: నేను మీ గజ్వేల్ బిడ్డను.. ప్రతిరోజు అందరికీ అందుబాటులో ఉంటాను, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్, అనంతసాగర్, బస్వాపూర్, వట్టిపల్లి, పలుగుగడ్డ, మందాపూర్, మునిగడప గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు, ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. అనంతరం మందాపూర్‌కు చెందిన ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన



సిద్దిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు



నాయకులకు తీర్మానపత్రాలు అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు అక్తర్ పటేల్, వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, రవి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్దిపేట పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

లక్షన్నర మెజార్టీ ఖాయం

సిద్దిపేటజోన్: సిద్దిపేట నియోజకవర్గ అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఖాయమని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక రియల్ ఎస్టేట్ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున మద్దతు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేష్, రాజేశం, మాజీ కౌన్సిలర్ రాజు, పట్టణ టీఆర్‌ఎస్ నాయకులు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు లింగం పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

మద్దూరు(హుస్నాబాద్)/కొండపాక(గజ్వేల్): ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్, హనుమతండా, తోర్నాల గ్రామాల్లో కేంద్ర బలగాతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంతో పాటు లద్నూరులో వాహనాల తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌ఐ షేక్ యూనుస్ అహ్మద్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కొండపాకలో కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పిస్తామంటూ కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో దళారులదే రాజ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

కోహెడరూరల్(హుస్నాబాద్): హుస్నాబాద్‌లో దళారులదే రాజ్యం అని.. సామాన్యుడు ఎమ్మెల్యేను కలిసే పరిస్థితి లేదని కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని సముద్రాల, బత్తులవానిపల్లి, నాగసముద్రాల, లక్ష్మాపూర్, పోరెడ్డిపల్లి, బస్వాపూర్, జ్యోతిరాంతండా, గద్దపల్లి, ముత్తన్నపేట, ఆరెపల్లి, చంద్రనాయక్‌తండా, ధర్మాసాగర్‌పల్లి, వెంకటేశ్వరపల్లి, సోమా రంపల్లి, తీగలకుంటపల్లి, వెల్దండపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు స్థానిక ఎమ్మెల్యే సన్నిహితుడు అయి ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గౌరవెల్లి పూర్తి కాకుండా కాంగ్రెస్ అడ్డుపడిందని అనడం సరి కాదన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు 70 శాతం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

పొన్నం ప్రభాకర్ సమక్షంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించాలి

కోహెడ(హుస్నాబాద్): హామీల అమలులో విఫలమైన బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించాలని పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కోహెడలో డిగ్రీ, ఐటీఐ కళాశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, మంద పవన్, సుధాకర్, జగన్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న పొన్నం ప్రభాకర్

పొన్నం సతీమణి ఇంటింటి ప్రచారం

చిగురుమామిడి: మండలంలోని చిన్న ముల్కనూర్‌లో సోమవారం ఉదయం, చిగురుమామిడి మండల కేంద్రంలో సాయంత్రం హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సతీమణి పొన్నం మంజుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిగురుమామిడి జెడ్పీటీసీ రవీందర్, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కుల రాజకీయాలు మానుకోండి

సైదాపూర్: నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్‌కు బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు కుల రాజకీయాలు చేస్తున్నారని సైదాపూర్ గౌడ కుల సంఘం నాయకులు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు వెన్కెపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, గున్నాల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. అభివృద్ధి చేస్తా



గురువన్నపేటలో మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



మహిళలకు దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

- స్థానికేతరులకు బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ జనగామ అభ్యర్థి 'కొమ్మూరి'

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తపాసుపల్లి, గురువన్నపేట, పోసాన్‌పల్లి, అయినాపూర్, కిష్టంపేట, గౌరాయపల్లి, మర్రిముచ్చాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టో అమలు చేస్తామన్నారు. గతంలో స్థానికేతరుడైన ముత్తిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. స్థానికేతరులకు బుద్ధి చెప్పి స్థానికుడినైన తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూ కబ్జాదారుడని.. అతడి అనురాగ్ యూనివర్సిటీ కోసం 500 మంది నుంచి ప్లాట్లు గుంజుకున్నాడని విమర్శించారు. తాను గతంలో చేర్యాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈప్రాంతానికి తపాస్‌పల్లి రిజర్వాయర్ కోసం రూ.1,000 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే దానిని ఓర్వలేని మంత్రి హరీశ్‌రావు కొండపాక, నంగునూరు మండలాలకు అక్రమంగా కాల్వలు తవ్వుకొని నీరు తరలిస్తున్నారని మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ కాల్వలను పూడ్చివేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసీఆర్.. సీఎం అయిన తర్వాత నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. దొరల భూములు రక్షించేందుకే ధరణిని తీసుకొచ్చారన్నారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు 500 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగరావు, మాజీ ఎంపీపీ పరమేశ్వర్, ఆగంరెడ్డి, మహదేవుని శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు కనకరాజు, నవీన్, అంజిరెడ్డి, రవి, నర్సింహులు, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడు కొమ్మూరిని గెలిపించండి

జనగామ: స్థానికుడు, కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 18వార్డులో సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోడలు దివ్య ప్రశాంత్‌రెడ్డి, బడికె ఇందిర, కౌన్సిలర్ అనిత వేణుమాధవ్, కామిని జయ, విజయలక్ష్మి, కూకట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు. 24వ వార్డులో గడప గడపకు ప్రచారం చేశారు. పాత బీటు బజారు, కురుమవాడ, నాగులకుంట, శివాలయం ఏరియాలో ఆరు గ్యారంటీ స్కీంలపై అవగాహన కల్పిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ప్రతాప్‌రెడ్డితోనే అభివృద్ధి..

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గం అభివృద్ధి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోనే సాధ్యమని ఆయన సోదరి పావనిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో ఇంటింటి ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గ్రామాల్లో ఇంటింటి ప్రచారం..

మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కొమ్మూరిని గెలిపించాలని మోడల్ ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిమ్మ శ్రావణ్‌కుమార్ రెడ్డి, జంగిటి విద్యానాథ్, ఆరుగొండ పర్శరాములు, సంతోష్‌రెడ్డి, బాలవినయ్, భాస్కర్, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, బాలకిషన్, మహాత్మాచారి, రమేష్, మోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.



జనగామలో ప్రచారం చేస్తున్న కొమ్మూరి కోడలు దివ్య



పడమటికేశ్వాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పావనిరెడ్డి

పోలింగ్ కేంద్రాల సందర్శన

నంగునూరు(సిద్దిపేట)/గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా సోమవారం ఎన్నికల అబ్జర్వర్ జయశ్రీభోజతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బూటియా మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎవరైనా ఎన్నికల వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నంగునూరు మండలంలోని రాజగోపాల్‌పేటలో దివ్యాంగులు, వృద్ధుల ఓట్ల నమోదును పరిశీలించారు.

తెలంగాణ బాద్‌షా కేసీఆరే..



జనగామ రూరల్: మంగళహారతులతో పల్లాకు స్వాగతం పలుకుతున్న మహిళలు



జనగామలో పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి
- కాంగ్రెస్‌కు ఓటువేస్తే కష్టాలు తప్పవు
- పార్టీ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ: గుజరాత్ నుంచి అమిత్ షా, ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వచ్చినా ఈ సారి తెలంగాణ రాష్ట్రానికి బాద్ షా సీఎం కేసీఆరే అని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ మండలం గానుగుపహాడ్, ఎర్రకుంట తండా, యశ్వంతాపూర్ గ్రామాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లాకు ఊరూరా బోనాలు, బతుకమ్మ, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. 24 గంటల కరెంటు కావాలా.. మూడు గంటలు ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్ నాయకులు చెప్పే కథలను నమ్మొద్దని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలు వారు పాలించే రాష్ట్రాల్లో అమలుకు నోచుకోకపోవడంతో ఇక్కడ ప్రజలు వారి మాటలను నమ్మడం లేదని తెలిపారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా బుక్కైన దొంగ రేవంత్ అన్నారు. అనేక మంది అభ్యర్థులకు టికెట్లను అమ్ముకున్న వ్యక్తి అని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తేనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా, పల్లా డ్యాన్స్‌లు చేస్తూ కార్యకర్తలు ఉత్తేజ పరిచారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బచ్చన్నపేట, జనగామ రూరల్, తదితర గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీల నుంచి పల్లా సమక్షంలో 300 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మున్సిపల్ కార్మికులతో..

జనగామ పట్టణం రైల్వేస్టేషన్ ఆవరణలో తెల్లవారుజాము పారిశుద్ధ్య కార్మికులను పల్లా కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి మూడు సార్లు వేతనాలను పెంచినట్లు చెప్పారు. జనగామలో ఈఎస్‌ఐ ఆస్పత్రి నెలకొల్పడానికి పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి దళితబంధు, గృహలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి పథకాల్లో అవకాశం కల్పిస్తామని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మద్దూరు(హుస్నాబాద్): ఎన్నికల అనంతరం సీఎం కేసీఆర్ నూతనంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ అన్నారు. సోమవారం దూళ్మిట్ట, మద్దూరు మండల కేంద్రాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధిస్తేనే జనగామ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మేక సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ దీపిక వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాచగొని పద్మా వెంకట్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు అరుణ, ఉపసర్పంచ్ మధు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలకు చేరుకున్న పాదయాత్ర..

చేర్యాల(సిద్దిపేట): కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, అలాగే జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలోని తమ్మడపల్లికి చెందిన యువజన సంఘం నాయకులు 15 మంది కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. సోమవారం పాదయాత్ర పట్టణ కేంద్రానికి చేరుకోగా మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు స్వాగతం పలికారు.

'పల్లా'ను గెలిపించాలి

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ జాగృతి సాంస్కృతిక సారథి, మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం మండలంలోని గోపాల్‌నగర్, చిన్నరామన్‌చర్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతం మధుప్రసాద్, ఖలీల్‌బేగమ్, లలిత, కవిత, వాణి, నర్సింగ్, స్వరూప, తార, రాజమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.



జనగామలో కౌన్సిలర్ బండ పద్మయాదగిరిరెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



దూళ్మిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న పల్లా సతీమణి నీలిమ

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీశ్‌కుమార్



సైదాపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్
- నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశాం

సైదాపూర్: రెండుసార్లు గెలిపించారు.. అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేశా. మూడోసారి ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎలబోతారం, చింతలపల్లి, రాంచంద్రాపూర్, జాగీర్‌పల్లి, సైదాపూర్, వెన్కెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుడి వరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సాగునీరు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశానని అన్నారు. తనపై పోటీ చేస్తున్న వ్యక్తి కరీంనగర్‌లో ఎస్సీ, బీసీలను నిలువునా ముంచాడని ఆరోపించారు. కార్యకర్తలను మానేరులో ముంచి హుస్నాబాద్‌కు వచ్చాడన్నారు. అలాంటి వ్యక్తిని నమ్ముకుంటే హుస్నాబాద్ ప్రజలను కూడా ముంచుతాడని పేర్కొన్నారు. సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తే అవినీతి రహితంగా మిగితా పనులు పూర్తి చేసి, నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతాడని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో అధ్యక్షులు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్‌లు శిరీష, సుమలత, కాంతమ్మ, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ నేతలు..

హుస్నాబాద్‌రూరల్: అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, శ్రావణ్ బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని తెలిపారు. రేపు మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, వంగ వెంకట్రామిరెడ్డి, నాయకులు బీలు నాయక్, పెసరు సాంబరాజు, అన్వర్‌పాషా, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో పచ్చగా పొలాలు

చిగురుమామిడి: కాళేశ్వరం జలాలతో గ్రామాల్లో పంట పొలాలన్నీ పచ్చగా ఉన్నాయని, చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు. సోమవారం చిగురుమామిడిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌కు మద్దతు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చిగురుమామిడి మండలపరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల సమన్వయ సమితి అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, నాయకులు శివప్రసాద్, శ్రీకాంత్, సదానందం, ఐరెడ్డి రాజిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.